ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక


ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :133 సోమవారం మార్చి 9 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమాలకు అడ్డాగా మారింది

**డాక్యుమెంట్ రైటర్లుమధ్యవర్తులతో అధికారుల కుమ్మక్కు?రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్. పరిధిలోని రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో అక్రమాల పర్వం కొనసాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.?**







(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్):మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కథనంలో భాగంగా భూములు, ఆస్తుల క్రయ-విక్రయాలకు సంబంధించిన ప్రక్రియలో నిబంధనలకు తిలోదకాలు చేస్తూ భారీ వసూళ్లకు పాల్పడుతున్నారన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.డాక్యుమెంట్ రైటర్లతో ముందే కుదిరిన డీల్ మేరకు అధికారులు ? పనిచేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ కోసం నేరుగా కార్యాలయానికి వెళ్తే పనులు జరగవు,? తప్పని సరిగా ప్రైవేటు మధ్యవర్తులను ఆశ్రయించాల్సిందేనని అప్లికెంట్లు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.?ఆస్తి విలువను బట్టి వసూళ్లకు దందా..?ఆస్తుల రేట్ల ఆధారంగా వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. కార్యాలయంలో ఒక్కరిద్దరు డాక్యుమెంట్ రైటర్లే ‘ఆడిందే ఆట, పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.? వీరే అధికారులకు అత్యంత సన్నిహితంగా ఉండి, క్రయ-విక్రయాల్లో కీలక పాత్ర పోషిస్తూ పెద్ద ఎత్తున దందాలు సాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.?సాయంత్రం లెక్కలు వసూళ్ల బాగోతం..?సమాచారం ప్రకారం, అధికారులు తమ వద్దకు వచ్చిన ప్రతి డాక్యుమెంట్‌ను పరిశీలించి అది ఏ డాక్యుమెంట్ రైటర్ నుంచి వచ్చిందో నోట్ చేసుకుంటారని, అనంతరం ‘ఫీజు టు ఫీజు’ పేరుతో వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకోసం ప్రత్యేకంగా నియమించుకున్న ఒక ప్రైవేటు వ్యక్తి సాయంత్రం వేళ డాక్యుమెంట్ రైటర్ల వద్దకు వెళ్లి, వారి పరిధిలో జరిగిన డాక్యుమెంట్ల సంఖ్య ఆధారంగా డబ్బులు వసూలు చేస్తాడని బాధితులు ఆరోపిస్తున్నారు.ప్రజాప్రతినిధులతో సన్నిహిత సంబంధాలు?కొంతమంది డాక్యుమెంట్ రైటర్లు విచ్చలవిడిగా సంపాదిస్తూ, జిల్లాలోని ప్రజాప్రతినిధులకు సన్నిహితంగా ఉంటూ అధికారులపైనే పెత్తనం చేసే స్థాయికి చేరుకున్నారన్న విమర్శలు పరిస్థితి తీవ్రతను సూచిస్తున్నాయి. దీంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తమవుతోంది.జిల్లా రిజిస్ట్రార్ పర్యవేక్షణ ఎక్కడ? అబ్దుల్లా పూర్‌మెట్ సబ్ రిజిస్ట్రార్ పైఇన్ని ఆరోపణలు వినిపిస్తున్నా, రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ రిజిస్ట్రేషన్ కార్యాలయంపై జిల్లా సబ్ రిజిస్ట్రార్ పర్యవేక్షణ ఏమైందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమాలపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇంత అవినీతి రాజ్యమేలుతున్న జిల్లా కలెక్టర్ కానీ ప్రభుత్వ అధికార యంత్రాంగాలు ఏసీబీ అధికారులు కానీ జాడలేరు అని చెప్పాలి అబ్దుల్లా పూర్ మెట్ సబ్ రిజిస్ట్రార్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజానీకం అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో



# మహిళా సాధికారతకు సామాజిక దృక్పథం మారాలి

**- మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి సందేశం**
**- వివిధ రంగాల్లో మహిళల పురోగతిపై ప్రశంసలు**
**- లింగ వివక్షను తొలగించాల్సిన అవసరం**






న్యూఢిల్లీ,//(మనప్రజాప్రతినిధి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల పురోగతి, సాధికారతపై ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్రను గుర్తిస్తూ వివిధ రంగాల్లో వారు సాధిస్తున్న విజయాలను ప్రశంసించారు. సమాజ అభివృద్ధికి మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం చేపడుతున్న పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని రాష్ట్రపతి అన్నారు. మహిళల విద్య, ఆరోగ్యం, ఉపాధి, భద్రత వంటి అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా మరియు సామాజికంగా బలపడేలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా మహిళలకు సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. అయితే మహిళల సాధికారత మార్గంలో ఇంకా కొన్ని అడ్డంకులు ఉన్నాయని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా సమాజంలో ఉన్న లింగ వివక్ష భావనను పూర్తిగా తొలగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలంటే సమాజ దృక్పథంలో మార్పు రావాల్సి ఉందని ఆమె స్పష్టం చేశారు. మహిళలను సమానంగా గౌరవించే సంస్కృతి ఏర్పడితేనే నిజమైన సమానత్వం సాధ్యమవుతుందని చెప్పారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళల గౌరవాన్ని కాపాడే బాధ్యతను తీసుకోవాలని రాష్ట్రపతి సూచించారు. కుటుంబం నుంచి సమాజం వరకు ప్రతి స్థాయిలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం అవసరమని పేర్కొన్నారు. మహిళల ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహం అందిస్తే దేశ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. మహిళల సాధికారత కేవలం ఒక వర్గానికి సంబంధించిన విషయం కాకుండా దేశ పురోగతికి సంబంధించిన అంశమని రాష్ట్రపతి తెలిపారు. మహిళలు విద్య, విజ్ఞానం, క్రీడలు, రాజకీయాలు, పరిశ్రమలు వంటి అనేక రంగాల్లో ప్రతిభను చాటుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ విజయాలు దేశానికి గర్వకారణమని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల శక్తి, సామర్థ్యాన్ని గుర్తుచేసే ఒక ముఖ్యమైన సందర్భంగా రాష్ట్రపతి పేర్కొన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారికి సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సమానత్వాన్ని స్థాపించవచ్చని ఆమె తెలిపారు. మహిళల సాధికారతకు అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు.

## మహిళల సాధికారతకు కట్టుబడిన ప్రభుత్వం ముఖ్యమంత్రి




**-మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు**
**-సంక్షేమ పథకాలతో మహిళలకు అండ**
**-మహిళా పారిశ్రామికవేత్తల తయారీ లక్ష్యం**

అమరావతి, మార్చి 8 (మన ప్రజా ప్రతినిధి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల సాధికారత దేశ అభివృద్ధికి అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. గతంలో ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం ద్వారా ప్రారంభమైన మహిళా సాధికారత ప్రస్థానం నేడు వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే స్థాయికి చేరుకుందని ఆయన తెలిపారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్న తీరు గర్వకారణమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. మహిళల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని తమ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యంగా "తల్లికి వందనం", "స్త్రీ శక్తి" పేరుతో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, "దీపం2" పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి కార్యక్రమాలు మహిళలకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తున్నాయని తెలిపారు. అలాగే వితంతువులకు "ఎన్టీఆర్ భరోసా" పింఛన్లను అందించడం ద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పథకాలు మహిళల జీవన స్థాయిని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ఆయన అన్నారు. ఉద్యోగ అవకాశాల్లో కూడా మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. మెగా డీఎస్సీ ద్వారా 7,955 మంది మహిళలకు ఉపాధ్యాయ ఉద్యోగాలు, 993 మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. అలాగే అంగన్‌వాడి మరియు ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీ అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. మహిళలు ఆర్థికంగా బలపడితేనే కుటుంబాలు మరియు సమాజం అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే లక్ష మందికి పైగా మహిళలను సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. మహిళల ఆరోగ్య భద్రతకు కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ఉచిత టీకా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మహిళల ఆరోగ్య సంరక్షణకు అవసరమైన వైద్య సేవలను విస్తరించేందుకు చర్యలు తీసు కుంటున్నామని ఆయన పేర్కొన్నారు మహిళల భద్రత, గౌరవం, స్వేచ్ఛను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమాజంలో మహిళలు భయభ్రాంతులు లేకుండా జీవించగల వాతావరణం ఏర్పడేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలంటే అందరి


## మహిళలకు వరాల జల్లు కురిపించిన విజయ్



**- టీవీకే పార్టీ అధికారంలోకి వస్తే రూ.2500 నెలసరి భృతి**
**- ఆరు గ్యాస్ సిలిండర్లు ఉచితం, పెళ్లికి బంగారం హామీ**
**- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన టీవీకే అధినేత**

చెన్నై, 7 మార్చి (మనప్రజాప్రతినిధి): మహిళా దినోత్సవం సందర్భంగా టీవీకే పార్టీ అధినేత విజయ్ మహిళలకు పలు హామీలు ప్రకటించారు. టీవీకే పార్టీ అధికారంలోకి వస్తే మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు నెలకు రూ. 2500 ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన ప్రకటించారు. అదేవిధంగా సంవత్సరానికి ఆరు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని చెప్పారు. ఆడబిడ్డల పెళ్లి సమయంలో 8 గ్రాముల బంగారం అందించడంతో పాటు మహిళలకు ఆర్థిక చేయూతగా రూ. 15 వేల సహాయం అందిస్తామని విజయ్ తెలిపారు. రేషన్ దుకాణాల్లో మహిళలకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. తమిళనాడులో మహిళలకు ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని టీవీకే అధినేత ప్రకటించారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం తమ పార్టీ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.

## గవర్నర్ నిలయంలో ఆత్మీయ వీడ్కోలు



మనప్రజాప్రతినిధి//హైదరాబాద్: తెలంగాణ గవర్నర్‌గా పని చేసిన జిష్ణు దేవ్ వర్మకి ఆదివారం సాయంత్రం గవర్నర్ నిలయంలో మంత్రి పొంగులేటి ఘనంగా వీడ్కోలు పలికారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి గవర్నర్‌కు పుష్పగుచ్ఛంతో అభినందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సుమారు అరగంట పాటు సాగిన ఈ భేటీలో పలు అంశాలను నెమరువేసుకుంటూ గవర్నర్‌కు హృదయపూర్వక వీడ్కోలు పలికారు.

## రంగురంగుల బ్రోచర్లతో అరవింద్ ఇన్ఫ్రా డెవలపర్స్ మోసం




మనప్రజాప్రతినిధి//నారాయణఖేడ్ మార్చ్ 8: అరవింద్ ఇన్ఫ్రా డెవలపర్స్ కంపెనీ గ్రీన్ ప్లాంటేషన్ ఫార్మ్ పేరుతో నారాయణఖేడ్ నియోజకవర్గంలో పదుల ఎకరాలలో ఫార్మ్ ప్లాట్స్ ఏర్పాటు చేశారు యాజమాన్యం. బ్రోకర్ల సహాయంతో గ్రామాలలోని పేదప్రజల అవసరాలను పసిగట్టి 3నుండి 4 లక్షలలోపు ఎకరం భూమిని కొనుక్కుంటున్నారు అరవింద ఇన్ఫ్రా డెవలపర్స్ యాజమాన్యం. స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను తమకు అనుకూలంగా మార్చుకొని అనుమతులు పొందకుండానే 121 గజాల చొప్పున కాకుండా గుంటల చొప్పున విక్రయాలు సాగిస్తున్నారు.

సినిమా వాళ్లలని, యూట్యూబ్ వాళ్ళని, జబర్దస్త్ టీం కొందరు కామెడియన్ లను ప్రచార కర్తలుగా పెట్టుకొని సామాజిక మాద్యమాలలో, రంగురంగుల బ్రోచర్లు తయారుచేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారం చేసేవారెవరు కూడ ప్లాట్లు కొనుక్కోరు, వారి మాటలు నమ్మినవాళ్లు మాత్రం నట్టేటమునుగుతున్నారు. బ్రోచర్లలో పెద్ద పెద్ద చెట్లు, పండ్ల మొక్కలు, ఎక్కడ చూసిన పచ్చదనం ఉట్టిపడే విధంగా, అసలు మట్టి, రాయి ముక్క కూడ కనబడని విధంగా ఫోటోలు వేసి



ఫేస్బుక్, వాట్సాప్, ట్విట్టర్ లలో ప్రచారం నిర్వహిస్తున్నారు. 1 గుంట భూమిలో 10 ఎర్రచందనం మొక్కలు పెంచుతామని ఆకట్టుకునే విధంగా బ్రోచర్లు తయారుచేసి సాఫ్ట్వేర్, బడా వ్యాపారస్థులు, ఉన్నత ఉద్యోగులే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ లాంటి ప్రాంతంలో గుంట భూమి కొనాలంటే 20నుండి 30 లక్షలు కావాలి, అరవింద్ లాంటి ఫార్మ్ ల్యాండ్ లలో గుంట భూమి కేవలం 2 లక్షల వరకు వస్తుండడం వారి అబద్ధపు బ్రోచర్లకు ఆకర్షతులై గుంట నుండి 5 గుంటల వరకు ఫార్మ్ ప్లాట్లను కొంటున్నారు. అరవింద్ ఇన్ఫ్రా డెవలపర్స్ లాంటి రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్ వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకపోయినా ఇష్టా రీతిన గుంటల చొప్పున ప్లాట్లు ఏర్పాటు చేస్తూ అధిక ధరలకు అంటగడుతున్నారు. ఫార్మ్ ల్యాండ్ వెంచర్లు కావడంతో నిబంధనలు అనుసరించాల్సిన అవసరం లేదని నమ్మబలుకుతూ ప్లాట్ల వ్యాపారం చేస్తున్నారు. ఫార్మ్ ప్లాట్లు కొంటే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఇటీవల స్పష్టం చేశారు. ఆయా ప్లాట్లకు అధికారికంగా అనుమతులు ఉండవని. వాటిలో చేపట్టే నిర్మాణాలకు అనుమతులు కూడా ఇవ్వరని తెలిపారు. ఆ ప్లాట్లు కొనుగోలు చేస్తే తరువాత ఇబ్బందులు తప్పవన్న విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలని సూచించారు. ఇది ఇలా ఉండగా తెలంగాణ మున్సిపల్ యాక్ట్ 2019, పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం ఫార్మ్ ప్లాట్లు అమ్మ వద్దని స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. 2000చదరపు మీటర్లు లేదా 20 గుంటల స్థలం ఉంటేనే వ్యవసాయ భూమిగా పరిగణించాలంటూ గతంలో ప్రభుత్వ స్పష్టతనిచ్చింది. అలాగే ఫార్మ్ ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయవద్దని స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖకు ఆదేశాలు ఉన్నాయి. అయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఖేడ్ నియోజకవర్గంలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాలు, సబ్ రిజిస్టర్ ఆఫీసులో ఫార్మ్ ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు జరుగుతుండడం గమనార్హం. మరోవైపు జీవో 131 ప్రకారం 2020 ఆగస్టు 31 తర్వాత అక్రమ లే అవుట్ లలోని ప్లాట్లకు అనుమతులు ఇచ్చేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేసింది. 10% పార్కులు, 30% రహదారుల కోసం స్థలాలు కేటాయించి లేఅవుట్లు అభివృద్ధి చేయాలన్న నిబంధనలు పాటించకుండా కొందరు ఫార్మ్ ప్లాట్లు, అక్రమ లే-అవుట్లు చేసి అమ్మకాలు జరుపుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు.

## ఢిల్లీ మెట్రో విస్తరణతో ప్రజల జీవితం సులభం ప్రధాని

**-మెట్రో ప్రదర్శనను పరిశీలించిన ప్రధాని**
**-రవాణా సౌకర్యాల్లో మెట్రో కీలక పాత్ర**
**-ఢిల్లీ ప్రజల దైనందిన జీవనంలో మార్పులు**



న్యూఢిల్లీ, మార్చి 8 (మనప్రజా ప్రతినిధి): ఢిల్లీ మెట్రోకు సంబంధి చిన ప్రదర్శనను పరిశీలించే అవకాశం లభించిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మెట్రో వ్యవస్థ వేగంగా విస్తరిస్తూ ఢిల్లీ ప్రజల జీవితాన్ని మరింత సులభతరం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రదర్శన ద్వారా మెట్రో సేవలు నగర ప్రజల దైనందిన జీవితంలో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయో స్పష్టంగా అర్థమైందని తెలిపారు. ఢిల్లీ నగరంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంలో మెట్రో సేవలు కీలకంగా మారాయని ప్రధాని అభిప్రాయపడ్డారు. వేగవంతమైన మరియు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థగా మెట్రో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణి కులు మెట్రో సేవలను ఉపయోగిం చుకుంటూ తమ గమ్యస్థా నాలకు సులభంగా చేరుకుం టున్నారని పేర్కొ న్నారు. మెట్రో వ్యవస్థ విస్తరణతో నగరాల్లో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడుతు న్నాయని ప్రధాని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మితమైన మెట్రో మార్గాలు ప్రజలకు సురక్షితమైన ప్రయా ణాన్ని అందిస్తు న్నాయని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో కూడా మెట్రో సేవలు ముఖ్యమైన పాత్ర పోషిసు _న్నాయని ఆయన వివరించారు. దేశంలోని ప్రధాన నగరాల్లో మెట్రో ప్రాజెక్టులు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. రవాణా రంగంలో ఆధునిక సదుపాయాలను అందించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని ఆయన తెలిపారు. నగరాల అభివృద్ధిలో మెట్రో ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ప

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో 'స్కాన్ చేస్తేనే ఎంట్రీ'

- మెట్రో తరహాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు
- ప్లాట్‌ఫామ్ టికెట్ లేకపోతే ప్రవేశం లేదు
- రెండు వైపులా ఆరు తనిఖీ కేంద్రాల ఏర్పాటు









హైదరాబాద్, 8 మార్చి (మనప్రజాప్రతినిధి): దక్షిణ మధ్య రైల్వేలో అత్యంత రద్దీగా ఉండే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో త్వరలో 'స్కాన్ చేస్తేనే ఎంట్రీ' విధానం అమలులోకి రానుంది. మెట్రో రైల్వే స్టేషన్లలో ఉన్న విధానాన్ని పోలి ఉండేలా ప్రయాణికుల ప్రవేశానికి ప్రత్యేక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. స్టేషన్ పునరాభివృద్ధి పనుల్లో భాగంగా ఈ కొత్త విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. ఈ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత స్టేషన్‌లోకి ప్రవేశించాలంటే తప్పనిసరిగా టికెట్ లేదా ప్లాట్‌ఫామ్ టికెట్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. టికెట్ లేనివారు లేదా ప్రయాణికులు కానివారికి స్టేషన్‌లోకి ప్రవేశం ఉండదు. భద్రతా తనిఖీల్లో భాగంగా ప్రతి ప్రయాణికుడికి సెక్యూరిటీ చెకింగ్‌తో పాటు లగేజీ స్కానింగ్ కూడా తప్పనిసరి చేయనున్నారు. స్టేషన్ భవనం రెండు వైపులా కలిపి మొత్తం ఆరు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కేంద్రాల్లో టికెట్ స్కానింగ్, ప్రయాణికుల తనిఖీలు, లగేజీ స్కానింగ్ వంటి ప్రక్రియలు నిర్వహించనున్నారు. ప్రయాణికులు ముందుగా స్కానింగ్ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాతే ప్లాట్‌ఫామ్‌లకు వెళ్లే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఈ భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన పనులు చివరి దశకు చేరుకున్నాయని రైల్వే అధికారులు తెలిపారు. ఈ విధానం అమలులోకి వచ్చిన తర్వాత స్టేషన్‌లో భద్రత మరింత బలోపేతం కావడంతో పాటు అనధికార ప్రవేశాలు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.

# కౌన్సిలర్ ను సన్మానించిన జానీ బేగం



మనప్రజాప్రతినిధి//తేదీ08/032026ఆదివారం: తిరుమలగిరి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాలుగోవార్డు కౌన్సిలర్ బత్తుల శకుంతలను శనివారం నాడు సామాజిక మహిళా సంఘం నాయకురాలు శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా జానీ బేగం మాట్లాడుతూ 4వ వార్డు కౌన్సిలర్ బత్తుల శకుంతల హాయంలో వార్డు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరారు,

# మా భూమి జోలికి రావద్దు మాకు న్యాయం చేయండి...




మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:గట్టుసింగారం రైతు లోడిగా వెంకటనారాయణ ఆవేదనవారసత్వంగా వాటాగా వచ్చిన వ్యవసాయ భూమి విషయంలో మాకు న్యాయం చేయాలని, పంపకాల్లో వచ్చిన వాటా భూమి జోలికి రావద్దని కూసుమంచి మండలంలోని గట్టుసింగారం రైతు లోడిగా వెంకటనారాయణ ఈ సందర్భంగా రెవిన్యూ, పోలీస్ అధికారులను వేడుకున్నారు. కూసుమంచి మండలం గట్టసింగారం గ్రామానికి చెందిన రైతు లోడిగా వెంకటనారాయణ కృష్ణవేణి దంపతులు, వారి ఇద్దరు పిల్లలతో కలిసి ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ వద్ద ప్రెస్ మీట్ నిర్వహించారు. మా అన్న లోడిగా వెంకన్నకు కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట 2.12 కుంటలు, గట్టు సింగారం 1.10 కుంటలు రెవిన్యూ గ్రామాలలో తన వాటా వ్యవసాయ భూమి ఉందన్నారు.. తమ్ముడైన నాకు గట్టు సింగారం రెవెన్యూ విలేజ్ లో 3.04 కుంటలు, జుజ్జులరావుపేట రెవిన్యూ విలేజ్లో 27 కుంటాల వ్యవసాయ భూమి ఉందన్నారు. ఈ రకంగా మా పెద్దలు వారసత్వంగా వచ్చిన భూమిని పంచి ఇచ్చారని తెలిపారు. 2020 సంవత్సరం నుంచి మా అన్న లోడిగా వెంకన్న నా వాటాకు వచ్చిన వ్యవసాయ భూమిలో తనకు వాటా ఉందంటూ గొడవ చేస్తూ ఏ పంట వేసిన నాశనం చేస్తూ చికాకు చేస్తున్నాడు. శుక్రవారం రోజు మా చేనుకు రక్షణగా మేము ఫెన్సింగ్ ఏర్పాటు చేశాము. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా శుక్రవారం రాత్రి సమయంలో చేనుకు వేసిన ఫెన్సింగ్ ధ్వంసం చేశారు. ఫెన్సింగ్ ధ్వంసం చేసిన దాంట్లో లోడిగా వెంకన్న (తండ్రి లింగయ్య), లొడిగా వెంకన్న (తండ్రి సైదులు), అతను భార్య లింగమ్మ, బయ్యారం పోలీస్ స్టేషన్ సిఐగా పనిచేస్తున్న మా బాబాయ్ కొడుకు తమ్ముడు వరస లొడిగా రవీందర్ తల్లి లోడిగ రవణమ్మ ప్రమేయం ఉన్నట్లు తెలిపారు. ఇది అనుమానమే కాదని, నష్టం కలిగించే పనులు వీరే చేస్తారని మాకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. ఈనెల నాలుగో తేదీన గురువారం రోజున లోడిగా వెంకన్న (తండ్రి లింగయ్య), భార్య రమాదేవి ఫోన్ చేసి మమ్మల్ని ఫెన్సింగ్ ఏర్పాటు ఎలా చేస్తారు అంటూ ఫెన్సింగ్ తొలగిస్తాం.. ధ్వంసం చేస్తామంటూ బెదిరించారు. ఈ విషయంపై వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయాల్లో నేను కోర్టును ఆశ్రయించడం జరిగింది. హైకోర్టు నాకు అనుకూలంగా ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. పోలీస్ ప్రొటెక్షన్ కూడా ఉంది. ఇన్ని ఉన్నా కూడా మమ్మల్ని ఇబ్బంది పెట్టేలా మా అన్న లోడిగా వెంకన్న, అనుచరులతో కలిసి నన్ను నా కుటుంబాన్ని ఇబ్బంది పాలు చేస్తున్నారుని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంలో రెవిన్యూ, పోలీస్ అధికారులను కలిసిన కూడా సరిగ్గా స్పందించడం లేదు. కూసుమంచి పోలీస్ స్టేషన్ కు వెళ్లి కేసు పెడితే పట్టించుకున్న దాఖలాలు లేవని, పోలీస్ వారి చర్యలు అవతల వారికే అనుకూలంగా ఉండేలా వ్యవహరిస్తూ నాలాంటి రైతుకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. రెవిన్యూ అధికారుల దగ్గరికి వెళ్లి సర్వే చేయమన్నా, హద్దులు పెట్టమన్నా కూడా పట్టింపులేనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ అనుదీప్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాకు న్యాయం జరిగేలా, మా వ్యవసాయ భూమి జోలికి ఎవరు రాకుండా చర్యలు తీసుకోవాలని గట్టుసింగారం రైతు లోడిగా వెంకటనారాయణ, కృష్ణవేణి దంపతులు, వారి పిల్లలు వర్షిత్, ఉత్తేజ్ సాయి ఖమ్మం ప్రెస్ మీట్ ద్వారా కన్నీళ్ళతో వేడుకున్నారు.

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన ముఖ్యమంత్రి

- లోక్‌భవన్‌లో మర్యాదపూర్వక భేటీ
- తెలంగాణకు అందించిన సేవలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి
- తెలంగాణ ఈశాన్య రాష్ట్రాల అనుసంధానానికి చేసిన కృషికి ప్రశంసలు



హైదరాబాద్, మార్చి 8(మనప్రజాప్రతినిధి): మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్న తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి లోక్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నర్‌గా ఆయన అందించిన సేవలను ముఖ్యమంత్రి స్మరించారు. తెలంగాణ గవర్నర్‌గా దాదాపు రెండేళ్ల పాటు పనిచేసిన సమయంలో జిష్ణు దేవ్ వర్మకు రాష్ట్ర ప్రజలతో ఏర్పడిన అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధి, పరిపాలనలో ఆయన అందించిన మార్గదర్శకత్వం, సేవలను గౌరవంగా ప్రస్తావించారు. రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలతో తెలంగాణకు మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో జిష్ణు దేవ్ వర్మ కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి తెలిపారు. కళలు, సంస్కృతి, సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, ఆవిష్కరణల వంటి విభిన్న రంగాల్లో పరస్పర సహకారం పెంపొందించేందుకు "తెలంగాణ నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్" కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ మరియు ఈశాన్య రాష్ట్రాల మధ్య పరస్పర అవగాహన, సహకారం మరింత బలపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఈ సంబంధాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్న జిష్ణు దేవ్ వర్మకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు

# ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్ అభివృద్ధి లక్ష్యం ముఖ్యమంత్రి

- కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశపెట్టింపు
- మూసీ నది పునరుజ్జీవానికి ప్రత్యేక ప్రణాళికలు
- మహిళా జర్నలిస్టులకు గౌరవం, రక్షణకు చర్యలు



హైదరాబాద్, మార్చి 8 (మనప్రజాప్రతినిధి): దేశంలోని ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలు ఎదుర్కొంటున్న ప్రమాదకర పరిస్థితులు హైదరాబాద్‌కు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. నగరాన్ని ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడే విధంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం కార్యాచరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జ్యోతిరావు పూలే భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా జర్నలిస్టులను సత్కరించిన అనంతరం ఆయన ఈ విషయాలను వెల్లడించారు. హైదరాబాద్‌ను దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమని ముఖ్యమంత్రి అన్నారు. కాలుష్య నియంత్రణలో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీ బస్సులను పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే ప్రణాళికను ప్రభుత్వం రూపొందించిందని ముఖ్యమంత్రి తెలిపారు. 2026 డిసెంబర్ 9 నాటికి నగరంలో వంద శాతం ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఆర్టీసీలో సుమారు 2,800 బస్సులు డీజిల్‌తో నడుస్తున్నాయని, ఇప్పటికే 500 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. డీజిల్ వాహనాలను నగర అవతలి ప్రాంతాలకు తరలించి వాటి స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు జీరో పన్ను విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. నగరంలో ఉన్న రెండు లక్షల ఆటోలను కూడా దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు పలు చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించనున్నట్లు తెలిపారు. కాలుష్యానికి కారణమవుతున్న రెడ్ మరియు ఆరెంజ్ కేటగిరీ పరిశ్రమలను నగర పరిధి బయటకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో గాలి నాణ్యత సూచిక ఆరెంజ్ కేటగిరీకి చేరిందని, మరింత ప్రమాదకర పరిస్థితులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అవసరమని ఆయన వివరించారు. మూసీ నది పునరుజ్జీవానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిందని ముఖ్యమంత్రి తెలిపారు. నదిలో పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్, ఉత్తరప్రదేశ్‌లో గంగా నది శుద్ధి, గుజరాత్‌లో సబర్మతీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల మాదిరిగానే మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అమలు చేయాలని భావిస్తున్నామని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మరియు జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాల మేరకు మూసీ నది పరిధిలో బఫర్ జోన్ నిబంధనలు అమలు చేస్తున్నామని తెలిపారు. నాలాల వద్ద 10 మీటర్లు, నదుల వద్ద 50 మీటర్ల బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు.

# ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు కనపడాలి



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం వారం రోజుల వ్యవధిలో ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం ఖమ్మం జనరల్ ఆసుపత్రిలోని పారిశుద్ధ్య నిర్వహణను 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఆస్పత్రి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ కేంద్ర భవనం నిర్మాణ పనులను, పార్కింగ్ స్థలం, ఆసుపత్రి పరిసరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఆర్ఎంఓ లు ఆసుపత్రి నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సిబ్బంది హాజరు నుంచి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశం వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి వద్ద పార్కింగ్ సక్రమంగా నిర్వహించేందుకు ఒక ఏజెన్సీ గుర్తించి బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రిలో పనికి రాని పాత ఫర్నిచర్, ఎక్విప్మెంట్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ కూడా చెత్త ఉండటానికి ఆస్కారం ఉండవద్దని అన్నారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రికి నిబంధనల ప్రకారం 200 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నప్పటికి ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి 15 వరకు చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగంగా ఆసుపత్రిలో స్పష్టమైన మార్పు కనిపించాలని, పారిశుధ్య సిబ్బందికి సరిగ్గా డ్యూటీ కేటాయిస్తూ ఫలితాలు వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాలంలో ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఆవరణలో నిర్మించనున్న రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా నాణ్యతతో చేపట్టాలని, ఆసుపత్రిలో అవసరమైన టాయిలెట్స్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు పారిశుద్ధ్య స్టాఫ్ నియమించి వేగంగా ఆసుపత్రి, పరిసరాలు క్లీన్ చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఆర్ఎంఓ డా. రాంబాబు, డా. రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మహిళా సాధికారికతోనే సమాజ అబివృది




మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం జిల్లా పోలీసు శాఖలో మహిళాఅధికారులు,సిబ్బంది అందిస్తున్న సేవలు అభిందనీయం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా మహిళామణులకు శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ శాఖలో పురుషులతోపాటు సమానంగా విధులు నిర్వర్తిస్తూ మహిళా అధికారులు,సిబ్బంది సమర్థవంతంగా తమ వంతు పాత్రను పోషిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలో కూడా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న మహిళామణులకు ఈ సందర్బంగా ధన్యవాదాలు తెలియజేసారు.జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలులిఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సూచనలతో సబ్ డివిజన్ల వారీగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులు మరియు సిబ్బందిని అధికారులు ఘనంగా సన్మానించారు.భద్రాచలం సబ్ డివిజన్లో పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.కొత్తగూడెంలోని ఐఎంఎ ఫంక్షన్ హాల్లో డిఎస్పి ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని మహిళా పోలీస్ అధికారులు,సిబ్బందిని ఘనంగా సత్కరించారు.పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లో విధులు నిర్వర్తించే మహిళా అధికారులను డిఎస్పీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

# తడి పొడి చెత్త పై అవగాహనా కల్పించిన సర్పంచ్ కోమల జ్యోతి రాంరెడ్డి



మనప్రజాప్రతినిధి//చేగుంట:చేగుంట మండల పరిదిలోని ఇబ్రహీంపూర్ గ్రామం లో 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజలకు పరిశుభ్రత,మరియు తడి,పొడి చెత్త పై గ్రామ సర్పంచ్ కోమల జ్యోతి రాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్ గ్రామ.సెక్రటరీ చంద్రశేఖర్, వార్డు సభ్యులు.వడ్ల రాజ్. ఎగ్గడి నవీన్. నిల నర్సిములు. . నిల స్వామి.కుమ్మరి రాజు. ఈదా మల్లేష్. తదితరులు పాల్గొన్నారు

# హుస్నాబాద్ బస్టాండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి




హుస్నాబాద్ మార్చ్ మన ప్రజాప్రతినిధి. 08):హుస్నాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారి దృష్టికి సీసీ కెమెరాల ఏర్పాటుకై చరవాణి ద్వారా తీసుకు వెళుతున్న హుస్నాబాద్ భారతీయ కిసాన్ సంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డిదొంగలకు దొంగతనాలకు అడ్డాగా మారిన హుస్నాబాద్ బస్టాండ్ నిత్యం సెల్ ఫోన్లు మరియు విలువైన వస్తువులు జేబులు కొడుతూ పోతూ ఇబ్బంది పడుతున్న ప్రజలు మరియు విద్యార్థులు ఆర్టీసీ పోలీసులు విధుల నిర్లక్ష్యం రెండు కోట్ల రూపాయలతో బస్టాండ్ ఆధునికరణ చేయడం హర్షనీయం కానీ దానిలో మూడవ కన్ను అయినటువంటి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరం సీసీ కెమెరాలు బస్టాండ్ లో లేకపోవడం వల్ల ప్రయాణికుల యొక్క జేబులు కొడుతూ సెల్ఫోన్లతో పాటు విలువైన వస్తువులను దొంగతనాలు నిత్యం చేయడం జరుగుతుంది ఆర్టీసీకి సంబంధించిన పోలీసులు వీధిలో నిర్లక్ష్యం చేస్తూ బస్పాసులు ఇచ్చేటువంటి క్యాబిళ్ళకే పరిమితమైనారు ఆర్టీసీ పోలీసులు బస్టాండ్ లో విధుల్లో నిర్లక్ష్యం మరియు పోలీసుల నిఘా లేకపోవడంతో ప్రయాణికులకు దొంగతనాలతో తప్పని తిప్పలుగా మారింది ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు జిల్లా ఆర్ఎం స్పందించి వెంటనే దొంగల బారి నుండి విలువైన వస్తువులు పోకుండా ఉండాలంటే హుస్నాబాద్ బస్టాండ్ లో సీసీ కెమెరాలు వెంటనే ఏర్పాటు చేయాలని హుస్నాబాద్ ప్రజలు తో పాటు వివిధ పార్టీలు భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి కోరడం జరుగుతుందిబస్టాండ్ లో జరుగుతున్న దొంగతనాల విషయంపై స్థానిక ఏసిపిమరియు హుస్నాబాద్ సిఐ మరియు ఎస్ఐ దృష్టికి తీసుకువెళ్ళు బస్టాండ్ లో వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ ఆర్ఎం కరీంనగర్ మరియు హుస్నాబాద్ డిఎం కు ఒక వినతి పత్రం అందజేయడం జరుగుతుంది మహిళా సాధికారికతోనే సమాజ అబివృది : ఎస్పీ రోహిత్ రాజు మన ప్రజాప్రతినిధులు దినపత్రిక కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంజిల్లా పోలీసు శాఖలో మహిళా అధికారులు,సిబ్బంది అందిస్తున్న సేవలు అభిందనీయం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా మహిళామణులకు శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ శాఖలో పురుషులతోపాటు సమానంగా విధులు నిర్వర్తిస్తూ మహిళా అధికారులు,సిబ్బంది సమర్థవంతంగా తమ వంతు పాత్రను పోషిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలో కూడా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న మహిళామణులకు ఈ సందర్బంగా ధన్యవాదాలు తెలియజేసారు.జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సూచనలతో సబ్ డివిజన్ల వారీగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులు మరియు సిబ్బందిని అధికారులు ఘనంగా సన్మానించారు.భద్రాచలం సబ్ డివిజన్లో పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.కొత్తగూడెంలోని ఐఎంఎ ఫంక్షన్ హాల్లో డిఎస్పి ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని మహిళా పోలీస్ అధికారులు,సిబ్బందిని ఘనంగా సత్కరించారు.పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లో విధులు నిర్వర్తించే మహిళా అధికారులను డిఎస్పీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.భవదీయ కవ్వ వేణుగోపాల్ రెడ్డి భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్

# మహిళా సాధికారత కోసం... సమాన హక్కుల కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చిన



హుస్నాబాద్ మార్చ్ //మనప్రజాప్రతినిధి.08):హుస్నాబాద్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సిద్దిపేట జిల్లా మై భారత్ మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ దండు లక్ష్మి కొమురయ్య ఉపాధ్యాయురాలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా సాధికారత మహిళా సమాన హక్కుల కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు మహిళలు వంటింటికే పరమతం కాకుండా సమాజ హిత కార్యక్రమంలో భాగ్యస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆమె పేర్కొన్నారు మన సాధికారత కోసం అందరం కృషి చేస్తామని ఆమె అన్నారు మహిళా దినోత్సవ సందర్భంగా కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రత్యేక అధికారిని రాగుల మమతా యాదవ్ గారికి మున్సిపల్ చైర్మన్ దండులక్ష్మి కొమురయ్య వైస్ చైర్మన్ చిత్తారి పద్మ రవీందర్ గారి చేతుల మీదుగా శాలువతో మెమొంటో ఘనంగా సన్మానం చేసినారు మహిళ సాధికారత కోసం అన్ని రంగాల్లో మహిళా మణులు రాణించాలని అన్నారు జిల్లా యువజన క్రీడా అధికారి జంగాపల్లి వెంకట నరసయ్య మాట్లాడుతూ మహిళలు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఆటలు ఆరోగ్యం అందరి బాధ్యతగా గుర్తించాలని ఆయన అన్నారు అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్న విషయాన్ని వివరించారు.. పురుషులతో సరి సమానంగా వ్యవహరిస్తూ సృష్టికి మూలంగా నిలుస్తున్న స్త్రీలు పవిత్రమైన వారూగా గుర్తించారు వారు పేర్కొన్నారు సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ మాట్లాడుతూ మా సంకల్ప సంస్థ రెండు దశాబ్దాలుగా మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు మహిళలు అంతరిక్షంలో సైతం వివరిస్తున్నారని వారి ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని ఆయన కోరారు. ఆదర్శవంతమైన మహిళామూర్తులు ఎంతోమంది జన్మనిచ్చిన దేశం భారతదేశం అని ఆయన అన్నారు దేశానికి ఆదర్శమూర్తి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే దీరామని అని కొనియాడారు మై భారత్ మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ దండు లక్ష్మి కొమురయ్య గారికి మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తూరు పద్మా రవీందర్ గారికి ఘనంగా శాలువతో మెమొంటో సన్మానం చేయడం జరిగింది అనంతరం పాఠశాల ఉపాధ్యాయురాలకు సన్మానం చేయడం జరిగింది మున్సిపల్ చైర్ పర్సన్ దండు లక్ష్మి పాడిన పాట సభకు ఆకర్షనీయంగా ఉందని విద్యార్థులు చప్పట్లతో అభినందనలు తెలిపారు వివిధ రంగాల్లో రాణిస్తున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా బోకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తరి పద్మా రవీందర్ కౌన్సిలర్ సావుల మంజుల ఉపాధ్యాయురాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడల్లో గెలిచిన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు




హుస్నాబాద్ మార్చ్//మనప్రజాప్రతినిధి 08):ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగిన క్రీడా పోటీల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ హుస్నాబాద్ కోకో జట్టు అసెంబ్లీ నియోజకవర్గ నిలిచిన సందర్భంగా ఆదివారం రోజున కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకోవడం జరిగిందని పాలిటెక్నిక్ కళాశాల యజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల ఆటతీరు పట్ల కేంద్ర మంత్రి హర్షం వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ హుస్నాబాద్ ప్రిన్సిపల్ పంచదార శ్రీదేవి తెలిపారు.అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. ముందు ముందు పార్లమెంట్ స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో జాతీయస్థాయిలో క్రీడలు రాణించాలని మంత్రి ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు ఉండాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్వోడీలు శ్రీను, ఇందు, గీతా రాణి,ఓస్ వెంకటేశం, కళాశాల ఇంచార్జ్ పిడి మోహన్ నాయక్ మరియు ఉపన్యాసకులు ,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమమే నా ప్రధమ కర్తవ్యం



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 08 మార్చ్ : ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ మహిళల సాధికారత, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. మహిళలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తనతో నేరుగా చర్చించవచ్చని కోరారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళా సంఘాలకు కుర్చీలు, టేబుల్స్‌ను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ శశికళ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని మహిళలను కూడా శాలువాలతో సత్కరించారు. గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహిళా దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శశికళ ఎస్సై సిరిసిల్ల అశోక్ , వార్డు సభ్యులు రేగుల కార్తీక్, మామిడి సుశీల, మామిడి శ్రీను, చేరాల వంశీ, రాకం సుమన్, కొట్టె ప్రమీల, అంతటి శ్రీకాంత్, కూనబోయిన ఎల్లవ్వ, వివోలు జెట్టి వినోద, గొడుగు భాగ్యలక్ష్మి, కాసుపాక రాణి, కునబోయిన లావణ్య, అంగన్‌వాడి టీచర్లు విజయ, ఆశా కార్యకర్తలు గొర్రె లక్ష్మీ, దాసరి అనంతలక్ష్మీ, సింది లక్ష్మీ, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు భరోసా

మనప్రజాప్రతినిధి//యాదాద్రి భువనగిరి:బాధిత కుటుంబాలకు భరోసాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశంఒక్క గజం భూమి కూడా ఎక్కడకి పోదని..ఎవరు అధైర్యపడవద్దని యాదగిరిగుట్ట పట్టణంలోని పలు కాలనీలలో మార్నింగ్ వాక్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు. ప్రజలకు భరోసాగా బయలుదేరి పర్యటించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీలలో ప్రజలతో మాట్లాడి అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఈ భూములు ఈ ప్లాట్స్ ఈ ఇల్లులను ఎవరు ముట్టుకోరని సర్వ అధికారాలు మీవేనని వారికి ధైర్యం నింపారు.ఈ పర్యటనలో స్థానిక అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు స్వయంగా ప్రజలకు హామీ ఇచ్చారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు


# బాధిత కుటుంబాలకు భరోసా



మనప్రజాప్రతినిధి//యాదాద్రి భువనగిరి: బాధిత కుటుంబాలకు భరోసాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశంఒక్క గజం భూమి కూడా ఎక్కడకి పోదని..ఎవరు అధైర్యపడవద్దని యాదగిరిగుట్ట పట్టణంలోని పలు కాలనీలలో మార్నింగ్ వాక్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు. ప్రజలకు భరోసాగా బయలుదేరి పర్యటించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీలలో ప్రజలతో మాట్లాడి అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఈ భూములు ఈ ప్లాట్స్ ఈ ఇల్లులను ఎవరు ముట్టుకోరని సర్వ అధికారాలు మీవేనని వారికి ధైర్యం నింపారు. ఈ పర్యటనలో స్థానిక అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు స్వయంగా ప్రజలకు హామీ ఇచ్చారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు బీర్ల అయిలయ్య ఆదేశించారు..అసత్య ప్రచారాల వల్ల కన్నీరు మున్నీరు అవుతున్న ప్రజలను కలసి ఎవరు బాధపడవద్దని భరోసానిచ్చారు..యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు, ఇల్లు పోతాయనే భయం అవసరం లేదని.. కొంతమంది ధర్నాలు చేస్తున్నారు వాటిని నమ్మవద్దని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. నిషేధిత జాబితాలో అవి ఉన్నప్పటికీ వాటికి ఏలాంటి ధోకా కాలేదని ఆయన స్పష్టం చేశారు.

# నూతన వధూవరులను ఆశీ ర్వదించిన జనగామ ఎమ్మెల్యే పల్లా





మనప్రజాప్రతినిధి//జనగామ: జనగామ నియోజకవర్గం, జనగామ పట్టణ కేంద్రంలో జరిగిన పలు వివాహాది శుభకార్యాలకు హాజరైన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,నవ దంపతులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజక వర్గం,చేర్యాల మండలం,తాడూరు గ్రామం యాదవ కుటుంబానికి చెందిన నూకల.దేవేందర్ యాదవ్ చాలా సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ లో పనిచేస్తున్న కుటుంబం.వీరి కుమార్తె అనూష కాలు ఆపరేషన్ కోసం పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం కాగా ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి.కిరణ్ కుమార్ గౌడ్,వద్దకు తీసుకెళ్లగా వారు పీసీసీ అధ్యక్షుడు బొమ్మ.మహేష్ కుమార్ గౌడ్ (మీజ),దృష్టి కి తీసుకెళ్లడం జరిగింది,తక్షణం స్పందించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,(1,25,000)లక్ష ఇరువై అయిదు వేల రూపాయల ఎల్ ఓ సి,మంజూరు చేయించడం జరిగింది.ఇట్టి మంజూరు పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు,నాగపురి.కిరణ్ కుమార్,అనూష కి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కిరణ్ కుమార్,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఈరు.రామలింగం,నూకల.దేవేందర్,నూకల.విజయ్, నూకల.స్వామి, మరబోయిన.స్వామి ,నరేష్,తదితరులు పాల్గొన్నరు.

# చేర్యాల మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం, చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక వాసవి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు వంగ జయలక్ష్మి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళామణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.సమాజ నిర్మాణంలో మహిళలు పోషిస్తున్న పాత్ర అపూర్వమని,కుటుంబం నుంచి దేశాభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళల సేవలు అమూల్యమని ఆయన పేర్కొన్నారు.మహిళల సాధికారత లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు.విద్య,ఉపాధి, రాజకీయాలు,శాస్త్రసాంకేతిక రంగాలు, క్రీడలు వంటి ప్రతి విభాగంలో మహిళలు ప్రతిభ చాటుతూ దేశ ప్రగతిలో కీలక భాగస్వాములవుతున్నారని తెలిపారు.అలాగే కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కాటం తేజ సంజీవులు మాట్లాడుతూ మహిళల ఆత్మవిశ్వాసం,పట్టుదల,కష్టపడి పనిచేసే తత్వం సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం, మహిళల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. చేర్యాల కాంగ్రెస్ మహిళ పట్టణ అధ్యక్షురాలు వంగా జయ లక్ష్మీ మాట్లాడుతూ,మహిళల భద్రత,గౌరవం,సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,విద్యావంతమైన మహిళ సమాజానికి మార్గదర్శకురాలిగా నిలుస్తుందని,అందుకే బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సాధికారతకు మాత్రమే కాకుండా వారి హక్కులు,అవకాశాలపై సమాజంలో అవగాహన పెంచే సందర్భంగా నిలుస్తుందని,మహిళలు అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగి విజయ శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం మున్సిపల్ మహిళా కార్మికులకు మరియు ఆశా వర్కర్లకు,ఇతర మహిళలకు,చీరలు బహుమతులు అందజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకటాచారి,సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి దాసరి కళావతి,కౌన్సిలర్లు కొమ్ము రాజేశ్వరి నర్సింగరావు,షరీపా ఖాజా,రాజేశ్వరి,సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి,కాటం సంజీవులు, చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని,తాటికొండ సదానందం,పాల లక్ష్మీనారాయణ,తడక లింగం,మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగరావు, ఆడెపు చంద్రయ్య,ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు,మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా పోలీస్ కానిస్టేబుళ్లను సత్కరించిన అడిషనల్ డీసీపీ



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక పత్రిక ఖమ్మం జిల్లా: పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంసమాజ భద్రత, చట్ట పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర అభినందనీయమని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ లోని మహిళా పోలీస్ కానిస్టేబుల్స్,అధికారుల సేవలను గుర్తించి, వారి ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ.. శాలువాలు, జ్ఞాపికలతో అడిషనల్ డీసీపీ ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖలో మహిళల భాగస్వామ్యాన్ని, వారి అంకితభావాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది సేవలు అద్భుతంగా ఉన్నాయని, అన్ని కేసుల్లో సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తూ.. ఫ్యామిలీ కౌన్సెలింగ్ చేసి భార్యాభర్తలను ఒక్కటి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు మనోధైర్యంతో ముందుకు సాగాలి



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 08 మార్చ్ : మహిళలు మనోధైర్యంతో ముందుకు సాగాలని ఎస్సై సిరిసిల్ల అశోక్, సర్పంచ్ మామిడి రాజులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్ లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు విద్యావంతులు అయినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఆకాశంలో, అవనిలో సగభాగమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న సౌకర్యాలను మహిళలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ మొదలుకొని రాష్ట్రపతి వరకు నేడు దేశంలో మహిళలు ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. అందరూ రెండు చేతులతో పని చేస్తే నేడు మహిళలు ఆరు చేతులతో పనిచేస్తూ ఆదిపరాశక్తులుగా గుర్తింపు పొందారన్నారు. మహిళలపై ప్రభుత్వాలకు నమ్మకం బాగా ఏర్పడడం వల్లనే ఎంత కావాలన్నా మహిళా సంఘాలకు రుణాలు ఇస్తున్నాయన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు క్రీడలలోను మహిళలు రాణించడం సంతోషించదగ్గ పరిణామం అన్నారు. మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్న తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవడం వారి సహనానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించి విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులను అందజేశారు. తొలుత విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయినీలు సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, షమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత, స్వాతి, శ్రీనివాస్, సంతోష్, రమేష్, రాజు, తిరుపతి, రాజులతోపాటు విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

